

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 7 మే 2025 పేజీలు 8




▸ పట్టపగలే రేకులంపల్లి వాగు శివారు వాగులో భారీ ఎత్తున ఇసుక రవాణా

▸ రైతుల పంట పొలాల బోర్లు ఎండిపోతున్నాయి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు

# ఇసుక దోపిడీ

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గం. కౌకుంట్ల మండల పరిధిలోని రేకులంపల్లి వాగులో నుంచి భారీఎత్తున అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నా కూడా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు రైతులు ఆరోపణలు చేస్తున్నారు. వాగుకు చుట్టుపక్కల వ్యవసాయ పొలాలు ఎండి



పోవడంతో గత రెండు మూడు రోజుల నుంచి రెండు భారీ హిటాచిలు ఏర్పాటు చేసుకొని పెద్ద ఎత్తున టిప్పర్ల ద్వారా ఇసుక రవాణా చేయడం జరిగిందని గ్రామస్తులు రైతులు ఆరోపించారు. ఈ విషయాన్ని అక్కడ ఉన్న రైతులు విలేకరులకు సమాచారం అందించగా విలేకరులు హుటాహుటిన మంగళవారం అక్కడికి వెళ్లి పూర్తి వివరాలు సేకరించారు. జిల్లా కలెక్టర్ నుంచి అనుమతులు తీసుకోవడం జరిగింది అని ఇసుక రవాణా చేసేందుకు గాను రేకులంపల్లి వాగు పక్కలో ఉన్న కనుమనూరు. వాగులో నుంచి ఇసుకను తీసుకోవడానికి అనుమతి ఉన్నదని అక్కడ వదిలిపెట్టి రేకులంపల్లి వాగులో నుంచి ఇసుక రవాణా చేయడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని దానివలన పంట పొలాలకు సంబంధించి వ్యవసాయ బోర్లు

మిగతా 2లో

## నూనె గింజల ఉత్పత్తిని పెంచాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లాలో నూనె గింజల ఉత్పత్తిని పెంచాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళ వారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ అమలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ మిషన్ ప్రధాన ఉద్దేశ్యం దేశీయంగా తినదగిన నూనె గింజల ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా దిగుమతులపై ఆధారాన్ని తగ్గించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ మద్దూరు, దామరగిద్ద, మక్తల్ మండలాల్లో ఉన్న రైతు ఉత్పత్తిదారుల సంఘాల సహకారంతో సుమారు 1500 హెక్టార్లలో (పల్లీ) వేరుశెనగ సాగును ప్రోత్సహించ నున్నట్లు తెలిపారు. ఈ ఉద్దేశంతో రైతులకు నాణ్యమైన విత్తనాల సరఫరా, ఉత్పాదకత పెంపునకు శిక్షణా కార్యక్రమాలు, కృషి విజ్ఞాన కేంద్రాల (%ఖఎఖం%) ద్వారా ఫార్మర్ ఫీల్డ్ స్కూల్స్ నిర్వహించనున్నట్లు వివరించారు. అలాగే మైక్రో ఇరిగేషన్ (స్ప్రింక్లర్లు) ఏర్పాటు కోసం ఉద్యానవన శాఖ సహకారం అవసరమని, అలాగే ఆయిల్ ప్రొడక్షన్ యూనిట్ల ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ (%ూణవీ%) మద్దతు ఇవ్వాలని జాన్ సుధాకర్ విజ్ఞప్తి చేశారు. ఆయా ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన అన్ని రకాల సహాయాన్ని డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ అందించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్, ఇరిగేషన్ ఈ ఈ బ్రహ్మానందరెడ్డి, నారాయణపేట వ్యవసాయ అధికారులు, మద్దూరు, దామరగిద్ద, మక్తల్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, ఎఫ్ పీ వో ప్రతినిధులు పాల్గొన్నారు.

## సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** భూ సమస్య ఉన్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తెలిపారు మంగళవారం మండల పరిధిలోని మున్ననూరు తాడిపర్తి గ్రామాల్లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులను కలెక్టర్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరు రెవెన్యూ శాఖను సద్విని చేసుకునే విధంగా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు రెవెన్యూ సదస్సు నిర్వహించనున్న గ్రామాల్లో దరఖాస్తులను ఒకరోజు ముందుగానే పంచడం టామ్ టామ్ చేయించడం వంటివి చేయాలని తెలిపారు భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు మండలంలోని మున్నూరు గ్రామంలో 35 దరఖాస్తులు తాడిపర్తి గ్రామంలో 36 దరఖాస్తులు కలసి మొత్తం 71 వచ్చినట్టు తెలిపారు దరఖాస్తులను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించే ప్రయత్నం చేయాలని, సక్సెషన్ కు సంబంధించి వెంటనే నోటీసులు జారీ చేయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం తాసిల్దార్లు పాండు రాజు డి సెక్షన్ సూపర్డెంట్ మదన్ డిటి తిలక్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే అధికారులు, గ్రామాల్లో భూభారతి సదస్సులు

- రైతులు ఎటువంటి ఫీజు లేకుండా తమ హక్కుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు
- జిల్లా కలెక్టర్ కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్‌న్యూస్:** రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని తమ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. ఇటిక్యాల మండలం వావిలాల గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ పాల్గొని,ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెడుతున్న భూ భారతి (ఆర్వోఆర్) చట్టం అమలులో భాగంగా జిల్లాలో ఇటిక్యాల మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాలోని 28 మండలాల్లో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. ధరణీస్తానంలో భూభారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. గతంలో భూసమస్యల పరిష్కారం కోసం ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి వచ్చేదని, ఇక ఇప్పుడు అధికారులు ప్రజల వద్దకు వచ్చి,వారి అర్జీలను ప్రత్యక్షంగా స్వీకరిస్తున్నారని తెలిపారు. భూభారతి చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, అర్హులను గుర్తించి ఈ నెలాఖరులోపు వారికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. మొదటి రోజు భూ సమస్యలపై గోపాల్ దీన్నే గ్రామంలో 21 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.భూ సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడుతున్నాయని,మీ సేవా కేంద్రాల్లో ఫీజు ఉంటుందని, ఈ సదస్సుల్లో మాత్రం రైతులు ఎటువంటి ఫీజు లేకుండా తమ హక్కుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, పెండింగ్ సాదా బైనామా, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం వంటి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, ఇటిక్యాల తహసీల్దార్ వీర భద్రప్ప,ఎర్రవల్లి తహసీల్దార్ నరేష్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక దోపిడి

(మొదటి పేజీ తరువాయి)

కూడా పని చేయకుండా పోతున్నాయని రైతులు ఆరోపణలు చేస్తున్నారు. ఈ విషయమై కౌకుంట్ల మండలానికి సంబంధించి రెవెన్యూ అధికారులు అడ్డాకుల మండలం సంబంధించి రెవెన్యూ అధికారులు చర్చించిన తర్వాత ఇసుక రవాణకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని అధికారులు తెలిపారు. అలాగే కౌకుంట్ల మండల తాసిల్దార్ కూడా సమాచారం అందించగా వారు కూడా వెంటనే స్పందించి పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతనే వాగులో ఇసుక రవాణా కొనసాగిస్తామని వారు తెలిపారు.

## యువ వికాసం లబ్ధిదారులకు ఇంటర్వ్యూ చేసిన అధికారులు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం యూకో బ్యాంకు మాదారం పరిధిలో రాజీవ్ యువవికాసం పథకం కిందదరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అధికారులు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట్రాములు, యూకో బ్యాంకు బ్యాంకు మేనేజర్ హరిచంద్ర ప్రసాద్, ఏపిఎం సైదులు, ఎస్సీ కార్పొరేషన్ సీనియర్ నాయకులు శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఈశ్వరమ్మ వర్ధంతి

### చిన్నారులతో మాతృ పూజ వందన కార్యక్రమం





**నాగర్ కర్నూల్ ,మేజర్ న్యూస్:** సత్యసాయి బాలవికాస్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మంగళవారం సత్యసాయి మందిరంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఈశ్వరమ్మ చిత్రపటానికి భక్తి శ్రద్ధలతో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈశ్వరమ్మను కొనియాడుతూ భక్తి పాటలతో అలరించారు. ఈ సందర్భంగా చిన్నారులు మాతృమూర్తులకు పాదాలకు పసుపు కుంకుమ, పాలాభిషేకాలతో మాతృమూర్తులకు శ్రీ సూక్తం ప్రకారంగా పూజ చేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి తీర్థప్రసాదాలతో కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమంలో బాలవికాస్ టీచర్లు రాఘవేందర్, అరుణ, సువర్ణ, శివమ్మ,లలిత భాస్కర్, తిరుపతయ్య రంగారావు, ప్రదీప్, కృష్ణయ్య చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలపై ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన



**అమరచింత, మేజర్ న్యూస్:** ట్రాక్టర్ ప్రమాదాలపై మంగళవారం సాయంత్రం ట్రాక్టర్ యజమానులకు, డ్రైవర్లకు అమరచింత ఎస్ఐ సురేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని ఆయా గ్రామాల నుంచి ట్రాక్టర్ తో వచ్చిన డ్రైవర్లు, యజమానులను ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాక్టర్లు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. మైనర్లకు, చిన్న పిల్లలకు నడపడానికి ఇవ్వరాదని అలాగే పూర్తి చిన్న పిల్లలను పక్కన కూర్చోబెట్టి అతివేగంగా ట్రాక్టర్లను నడపరాదని ఆయన ఆదేశించారు. ట్రాక్టర్ ట్రాలీ వేసుకొని అతివేగంగా వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన సూచించారు. పోలీస్ నియమ నిబంధనాలను ఉల్లంఘించి ట్రాక్టర్లను నడిపితే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు ఆయా ప్రాంతాల డాక్టర్ డ్రైవర్లు, యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ఐ కాల్వలో పడి మహిళ మృతి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కేఎల్ఐ కాల్వలో పడి మహిళ మృతి చెందిన ఘటన మంగళవారం కల్వకుర్తి పట్టణంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన ప్రభావతి (35) సంవత్సరాల గృహిణి పంజుగుల రోడ్డులో గల కెఎల్ఐ కాలువలో శవమై కల్పించడంతో చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు, వెంటనే పోలీసులు కేఎల్ఐ కాలువ వద్దకు చేరుకొని శవాన్ని బయటకు తీశారు, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రభావతి గత కొన్ని రోజులుగా కల్వకుర్తి పట్టణంలో నివాసం ఉంటుందని తెలిపారు, తాగుడుకు బానిసై ఇంటి నుండి వెళ్లిపోయి మళ్ళీ వచ్చేదని, సోమవారం మధ్యాహ్నం ఇంటి నుండి వెళ్లి రాకపోవడంతో కుటుంబ సభ్యులు కల్వకుర్తి పట్టణమంతా వెతికారని తెలిపారు, ఉదయం చూసేసరికి కేఎల్ ఐ కాలులో శవమై కనిపించడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నిరయ్యారు, మృతురాలికి భర్త, కూతురు, కొడుకు ఉన్నారని పేర్కొన్నారు, భర్త డొక్క విష్ణు కల్వకుర్తి ప్రభుత్వ పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్నారు, మృతి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ దేవత ఆలయ నిర్మాణానికి జెకే ట్రస్ట్ చైర్మన్,మాజీ ఏఎంసీ చైర్మన్,మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహా చారి రూ.10వేలు ఆర్థిక సహాయంగా మంగళవారం ఆలయ నిర్మాణ కమిటీకి అందించారు.

## ముఖ్యమంత్రి ని కలిసిన కాంగ్రెస్ నాయకులు..



**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, కోస్గి మండల కాంగ్రెస్ నాయకులు నాగులపల్లి నరందేర్,సంపల్లి మోహన్ రెడ్డి లు హైద్రాబాద్ మంగళవారం నాడు కలిశారు.ఈసందర్భంగా ముఖ్యమంత్రి కి కోస్గి పట్టణ సమస్యలు గురించి వివరించారు.కోస్గి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి సయ్యద్ పహాడ్ వరకు గల రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయడం గురించి ముఖ్యమంత్రి కి వివరించారు.రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు త్వరితగతిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ని కోరారు.అదే విదంగా టెన్నిస్ కోర్టులో మ్యాట్ వేయించాలని కోరడంతో స్పందించిన ముఖ్యమంత్రి ప్రిన్సిపాల్ సెక్రెటరీ మనిక్ రాజు ను అదేశించి పనులు వెంటనే పూర్తయేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## పాఠశాల భవనాలను పరిశీలించిన విద్యాకమీషన్ చైర్మెన్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మంగళవారం మహబూబ్ నగర్ జిల్లాలోని బాలానగర్ మండలంలో ఉన్న మూడు జిల్లా పరిషత్ పాఠశాల యొక్క భవనాలను మరియు వాటికి ఉన్న స్థలం సౌకర్యాలు సమీపంలో ఉన్న పాఠశాలలు పరిశీలించారు. వారు పరిశీలించిన పాఠశాలలు పెద్ద రేవల్లి, ఒడిత్యాల, బాలికల ఉన్నట్లు పాఠశాల బాలనగర్ లను పరిశీలించారు. తదనంతరం వారు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ,మరియు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శివేంద్ర ప్రతాప్ తో సమావేశమయ్యారు. సమావేశంలో జిల్లా జిల్లాలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రతి మండలంలో రెండు లేదా మూడు పాఠశాలలను పరిశీలించాలని వాటికి కావాల్సిన సౌకర్యాలు వసతులు ఏ రకంగా ఉండాలి అనే అంశంపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ప్రవీణ్ కుమార్ ,ఏ ఎంవో దుంకుడు శ్రీనివాస్, బి డబ్ల్యు ఓ జరీనా బేగం ,డిప్యూటీ సీఈఓ, ఎంఈఓ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పరువు పోయిందనీ పెళ్లి కొడుకు తండ్రి ఆత్మహత్య - పెళ్లి జరగాల్సిన ఇంట్లో విషాదం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రెండు రోజుల్లో పెళ్లి జరగాల్సీ ఉండగా పెళ్లి కూతురు ప్రియుడితో వెళ్లి పోవడంతో తమ పరువు పోయిందనీ మదన చెంది పెళ్లికొడుకు తండ్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.పట్టణానికి చెందిన కాంజి గోవిందరావు కుమారుడు అభిషేక్ కు జ్ఞాని విజయ్ కుమార్ కూతురు శ్వేత తో పెళ్ళి నిశ్చయం అయింది.4 నెలల క్రితం అంగరంగ వైభవంగా ఎంగేజ్ మెంట్ కార్యక్రమం జరిపారు.ఈ నెల 9న పెళ్లి ముహూర్తం నిశ్చయించి పెళ్లి పత్రికలు ముద్రించి బంధు మిత్రులకు పంచిపెట్టి పెళ్లికి ఆహ్వానించారు. అంతేకాకుండా పెళ్లి ఏర్పాట్లు లక్షలు ఖర్చు చేసి పూర్తి చేశారు. అయితే మంగళవారం పెళ్లి కుమారుడిని చేయాల్సి ఉండగా ఆదివారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో పెళ్లి కూతురు ప్రియుడు వెంకటేష్ తో వెళ్లి పోయింది.దాంతో తన కొడుకు పెళ్లి ఆగిపోవడంతో పాటు తమ పరువు పోయిందనీ మదనపడి పెళ్లి కొడుకు తండ్రి కాంజీ గోవిందరావు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే పెళ్లి కూతురు ఇంట్లో కూతురి ప్రేమ వ్యవహారం తెలిసిన కప్పిపుచ్చి పెళ్లికి సిద్ధమై పరువు తీశారని దాంతో గోవిందరావు ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.కాగా పెళ్లి కూతురిని మామ వరుసకు చెందిన షోలాపూర్ కిషోర్,సంజీవ్ మరికొందరు ఆదివారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో కేంచి గోపాల్ ఇంటి దగ్గరకు ప్రేమికులు ఇద్దరినీ కారులో ఎక్కించి పంపారని సి సి పుతేజీలను సైతం పోలీసులకు అప్పగించామని తెలిపారు. తన తమ్ముడు చావుకు కారణమైన వారిపై చర్య తీసుకోవాలని మృతుని సోదరుడు కాంజి నారాయణ రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నామన్నారు

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ షోద్దీన్




**చారకొండ, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్ పై మంగళవారం ఎస్సై శంషుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శంషుద్దీన్ మాట్లాడుతూ గ్రామాలలో రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని. ప్రజలు వాటిపై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడిగితే చెప్పకూడదన్నారు. మొబైల్ యాప్ ద్వారా ఎలాంటి లోన్స్ తీసుకోకూడదన్నారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేష్ నాయక్, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, ఏఎస్ఐ అంజయ్య, హెడ్ కానిస్టేబుల్ తిరుమల్ రావు, పీసీలు శేఖర్, ప్రశాంత్, నాయకులు జెసిబి వెంకటయ్య గౌడ్ , జరుపటి కొండల్, ఏసారపు అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫారం తీగలు తాకి ఆవు మృతి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన రైతు ఆంజనేయులు విద్యుత్ ట్రాన్స్ఫారం తీగలకు తాకి ఆవు మృతి చెందింది. గత పది రోజుల కిందట ఆవు దూడ కూడా ట్రాన్స్ఫారం తీగల తగిలి చనిపోవడం జరిగింది. రైతు నా తల్లి నన్ను వదిలి పోయావా అంటూ బోరున విలపించడం పది రోజుల వ్యవధిలోనే ఆవు ఆవు దూడ రెండు స్థానికులకు కన్నీరు పెట్టించింది.

## కుటుంబ సమేతంగా జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను కుటుంబ సమేతంగా దర్శించుకున్న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.

## కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేత



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఈనెల 20వ తేదీన జరిగే అఖిలభారత సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొంటారని తెలియజేస్తూ తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ కు సమ్మె నోటీసు అందజేశారు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు, మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కల్వకుర్తి కమిటీ ఉపాధ్యక్షులు రమేష్, వెంకన్న, వెంకటయ్య, కార్మికులు తదితరులు ఉన్నారు.

## 20న ఆశా కార్యకర్తల జాతీయ సమ్మె



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** మే20న కార్మిక కర్షక జాతీయ సమ్మె దేశవ్యాప్తంగా జరగనున్న సందర్భంగా జాతీయ సమ్మెలో ఆశా కార్యకర్తలందరూ పాల్గొనబోతున్నట్లు మండల పరిధిలోని కోటకొండ పి హెచ్ సి డాక్టర్ చందనకి సమ్మెనోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆశా యూనియన్ జిల్లా నాయకులు రాధిక మాట్లాడారు కార్మికులను కట్టు బానిసత్వంలోకి మధ్య నాలుగు కార్మికులను వెంటనే రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని అన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉపాధి హామీ పథకం కూలీలకు 600 రూపాయలు సంవత్సరంలో 200 దినాలు కల్పించాలని జరుగుతున్న సమ్మెలో ఆశా కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. నోటీసు అందజేసిన వారిలో పడకుండా పి హెచ్ సి ఆశ యూనియన్ నేతలు నర్మద,జయమ్మ, కృష్ణవేణి,కల్పన,సోనమ్మ తదితరులు పాల్గొన్నారు

## రోడ్లపై అరపోసుకున్న వడ్లను ప్రభుత్వం కొనాలి

## - సిపిఐ (యంఎల్)మాస్ లైన్ డిమాండ్




**చిన్నచింత కుంట, మేజర్ న్యూస్ :** ప్రధాన రహదారులు, కల్లాలలో రోజుల తరబడి వడ్లు ఆరబోసుకున్న నేటికీ ప్రభుత్వం కొనలేదని సిపిఐ(యం ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు సాంబశివుడు తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలో రైతులు ఆరబోసుకున్న వడ్ల కల్లాల వద్దకు మాస్ లైన్ నేతలు వెళ్లి రైతులతో మాట్లాడారు. ఎన్ని రోజుల నుంచి మీరు ఈ వడ్లను ఆరబెట్టారు. ఎందుకు కొనట్లేదు దీని బాధ్యులెవరు అని అడిగితే రైతులు మేము ఈ యొక్క వడ్లను దాదాపు 25 రోజులు ఆరబెడుతున్నామని గన్ని బ్యాగులు, హమాలీలు కొరత ఉందని అధికారులు తెలుపుతున్నారు.అధికారులు మా యొక్క వడ్ల వద్దకు రావడంలేదనిరైతులు వాపోతున్నారన్నారు. తమ బాధను మొరపెట్టుకున్న రైతుల ఆవేదనను అర్థం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం నెలల తరబడి రోడ్లమీద పోసుకున్న వడ్లను వెంటనే కొనాలని, అదేవిధంగా రైస్ మిల్లల్లో రెండు రకాల వడ్లను కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.రెండు రకాల వడ్ల ధాన్యాన్ని కొనుగోలు చేయని రైస్ మిల్లర్లపై తగు చర్య తీసుకోవాలని, రైతు కు బోనస్ ను వెంటనే వారి ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు జే.ఎన్.దేవదానం, డివిజన్ కార్యవర్గ సభ్యులు కోళ్ల వెంకటన్న,చంద్రన్న, నర్సింహా, రైతు చందర్ పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**మద్దూరు మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జిల్లా అథ్లెటిక్స్ మరియు మద్దూర్ వాలీ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో అథ్లెటిక్స్ వేసవి శిక్షణ శిబిరం ను జిల్లా అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి రమణ పిఈటీ చే ప్రారంభించారు. అలాగే శిక్షణకు కావలసిన అట వస్తువులను క్రీడాకారులకు అందజేశారు. ఈ యొక్క శిక్షణ శిబిరంలో మద్దూరు మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారని నిర్వాహకులు భాస్కర్, ఫయాజ్ సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు, వివిధ పాఠశాల విద్యార్థులు, క్రీడా కారులు పాల్గొన్నారు.

## కిడ్నాప్‌కు గురైన యువతిని తీసుకు రావాలి : దళిత సంఘాల ఐక్యవేదిక



**పాలమూరు మేజర్ న్యూస్:** కిడ్నాప్ క గురైన దివ్య యువతని వెంటనే తీసుకురావాలని దళిత సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన దళిత యువకుడు నరేష్ ప్రేమించి పెళ్లి చేసుకున్న దివ్య కిడ్నాప్ కు గురై రెండు రోజులు కావస్తున్న పోలీసులు పట్టించుకోకపోవడం బాధాకరమ న్నారు. దివ్యను తిరిగి పోలీసులు తీసుకురావాలని కోరుతూ మంగళవారం దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో హాల్లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య, అరుంధతి బందు సేవాసమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్ మాట్లాడారు. మహబూబ్నగర్ పట్టణం శివశక్తి నగర్కు చెందిన దళిత యువకుడు నరేష్(,27) ఆంధ్రకు చెందిన దివ్య చౌదరి(26) ఇద్దరూ మార్చి రెండవ తేదీన హిందూ సాంప్రదాయ పద్ధతిలో పెళ్లి చేసుకు న్నారని, తమకు రక్షణ కల్పించాలని దళిత యువకుడు నరేష్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని గుర్తు చేశారు.ఇద్దరు హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నారని తెలిపారు ఈనెల 5వ తేదీ ఉదయం 8 గంటలకు దివ్యను వారి కుటుంబ సభ్యులు 9 మంది కిడ్నాప్ చేసి తీసుకెళ్తుండగా ప్రతిఘటించిన నరేష్ వాళ్ళ అమ్మను గొంతు నులిమి బెదిరించి తీసుకెళ్లారని తెలిపారు.ఇప్పటికైనా జిల్లా పోలీస్ యంత్రాంగం స్పందించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ విజయకాంత్, దళిత సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్, కెవిపిఎస్, టిఎమ్ఆర్పిఎస్, మాల మహానాడు, అరుంధతి బంధు సేవ సమితి, మహనీయుల శోభాయాత్ర, ప్రజా సంఘాల ఐక్యవేదిక, మాదిగ జేఏసి, సంఘాల నాయకులు రాయి కంటి రామదాసు,బోయపల్లి నరసింహులు, సింగిరెడ్డి పరమేశ్వర్, ప్రవీణ్ కుమార్, బ్యాగరి వెంకటస్వామి, గడ్డమీద గోపాల్, పాతూరు రమేష్, మల్లెల మాణిక్యం రాజు, తిమ్మప్ప, జుట్ల హనుమంతు, బుర్ర సురేష్, రాజు గాని అశోక్, ఆది విష్ణు, పడమటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అదనపు ఎస్పీకి వినతిపత్రం అందజేశారు.

## పక్క ప్రణాళికతో చదివితే విజయం సాధ్యం : టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పక్కా ప్రణాళిక తో చదివితే పోటీ పరీక్షల్లో విజయం ఖాయమని నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని బికెఎస్ కోచింగ్ సెంటర్ లో మంగళవారం విద్యార్థులకు చదువుపై శ్రద్ధ, పోటీ పరీక్షలకు సన్నద్ధ, సైబర్ నేరాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సెల్ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడు తూ విద్యార్థులు చిన్నతనం నుండి చదువుపై పట్టు సాధించాలని, ఏకాగ్రతతో ప్రణాళికబద్ధంగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉ ండాలన్నారు. నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం పొందడం సులువు కాదని, గట్టిగా ప్రయత్నిస్తే, అసాధ్యం ఏమీ ఉండదని ఎస్సై అన్నారు. నిరంతర శ్రమ, అహర్నిశలు కృషిచేసినప్పుడు కోరుకున్న స్థాయికి చేరుకోగలమని పేర్కొన్నారు. అలాగే నిరుద్యోగ అభ్యర్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేయడంతో పాటు, తమ పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని, లక్ష్యాలను నిర్దేశించుకుని చదివి విజయం సాధించాలని తెలిపారు. అలాగే సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు పాటించాలని సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరైనా అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి కే ఎస్ కోచింగ్ డైరెక్టర్ నవిత బి కే ఎస్ వెంకట్ రాములు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మే 20న సమ్మె జయప్రదం చేయండి : ఆల్ ట్రేడ్ యూనియన్ పిలుపు



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఈనెల 28 జరగనున్న సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని ఆల్‌ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన ఆల్ ట్రేడ్ యూనియన్సు రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటియు, ఏఐటీయూసీ, టియుసి, ఐ,ఐఎన్‌టి యుసి, టిఎన్‌టియుసి, బిఆర్‌టియు, ఏఐఏడబ్ల్యూ యూ సంఘాలు పాల్గొన్నారు. నాయకులు నల్లవెల్లి కురుమూర్తి, సురేష్ సి.వెంకటేష్, రాములు యాదవ్, ధన్వాడ రాములు ,నగేష్ కడియాల మోహన్ మాట్లాడుతూ సమ్మెలో కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలు పాల్గొనాలని కోరారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగాలను కాపాడాలని, ధరలను నియంత్రించాలని, కనీస వేతనాలు అమలు పరచాలని, మత విద్వేశం ఆపాలని ,సంపదపై పన్ను విధించాలని, సంపదను వికేంద్రీకరించాలని, కార్పొరేట్ అనుకూల విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా మార్చడం ఉపసంహరించాలని, ఎనిమిది గంటల పనిని పెంచడం, 12 గంటలు 14 గంటలు పని చేయాలనే చట్టాలను ఉపసంహరించాలని కోరితే జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు సీనియర్ నాయకులు కిళ్ళే గోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఖమర్ అలి, రామ్మోహన్, శ్రీనివాసులు, శివ నాయక్, నరేందర్, చంద్రయ్య , శ్రీనివాసులు, మహమ్మద్ అబీద్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం అభ్యర్థులకు ఈనెల 8 నుండి 14 వరకు ఇంటర్వ్యూలు

## - ఎంపీడీవో చంద్రశేఖర్



**లింగాల మేజర్ న్యూస్:** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకున్న లింగాల మండలంలోని అభ్యర్థులకు ఈ నెల 8 నుండి 14వ తేదీ వరకు బ్యాంకుల వారీగా లింగాల మండల ప్రజాపరిషత్ కార్యాల యములో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. ఇట్టి ఇంటర్వ్యూలు ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్, బ్యాంక్ మేనేజర్, ఎస్సీ కార్పొరేషన్, బిసికార్పొరేషన్, ఎపియంల ఆధ్వర్యములో 8వ తేదిన తెలంగాణా గ్రామీణ వికాస్ బ్యాంక్ తుమ్మన్ పేట, పంజాబ్ నేషనల్‌బ్యాంక్, పెద్దకార్పా ముల 9 మరియు 12 వ తేది నుండి 14 వరకు లింగాల ఎస్బీఐ, అచ్చంపేట మొదలైన బ్యాంక్‌ల ఇంటర్వ్యూలు నిర్వహించబడునని తెలిపారు. ఇంటర్వ్యూలకు వచ్చు లబ్దిదారులు మీసేవలో అప్లై చేసుకున్న దరఖాస్తూ కాపీతో పాటు అన్ని రకాల సర్టిఫికేట్స్ రెండు కాపీలు చొప్పున తీసుకురావాలని ఆయన సూచించారు.

## మృతుని కుటుంబానికి ట్రాక్టర్, జెసిబి యూనియన్లు ఆర్థిక సాయం అందజేత



**లింగాల,మేజర్ న్యూస్:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంభాన్ని చూసి చలించిపోయిన అతని మిత్రులు తమ ట్రాక్టర్, జెసిబి యూనియన్లు సంయుక్త ఆధ్వర్యంలో ఆ కుటుంబాన్ని ఆదుకుంటూ మేమున్నామంటూ భరోసా కల్పిస్తూ ఆర్థిక సహాయం అందించి అందరికి ఆదర్శంగా నిలిచిన సంఘటన లింగాలలో మంగళవారం జరిగింది. లింగాల మండల కేంద్రానికి చెందిన గాలేటి ప్రభాకర్ 5 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ట్రాక్టర్లు, జెసిబి యూనియన్ లు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. యూనియన్ తరపున కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి మృతుడు ప్రభాకర్ కుటుంబ సభ్యులకు రు. 45,500 అందజేసి గొప్ప మనసు చాటుకున్నారు. పేదరికంతో మగ్గుతున్న కుటుంబాలను యూనియన్ పరంగా ఆదుకొనటానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను విస్తృతపరిచి నిరుపేద పిల్లలకు విద్యా పరంగా చేయుత అందిస్తున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## తపాలా కార్యాలయ స్థలాన్ని పరిశీలించిన అధికారి



**కోస్గి మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా తపాల శాఖ అధికారి ఆదేశాల మేరకు కోస్గి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి రోడ్డులో గల తపాలా కార్యాలయ స్థలాన్ని మండల తపాలా అధికారి అశోక్ రెడ్డి పరిశీలించారు. మంగళవారం కోస్గి లో తపాలా సంస్థకు చెందిన ఖాళీ స్థలాన్ని జే సీ బి సహాయంతో చెత్త, మట్టిని తొలగించి కొలతలు తీసుకున్నారు. కోస్గి తపాలా కార్యాలయ సిబ్బంది బాల్ రెడ్డి,శివరాములు,సూర్యకిరణ్ పాల్గొన్నారు.

## పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని సన్మానించిన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పదవ తరగతిలో 566/600 మార్కులను సాధించిన విద్యార్థిని హరిషను మంగళవారం నారాయణపేటలో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి శాలువతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత విద్య వైపు మళ్లించాలని తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను కోరారు. ఉన్నత విద్య చదువుకునే విద్యార్థులను తమ ఫౌండేషన్ ప్రోత్సహిస్తుందని తెలిపారు. విద్యార్థిని హరిష తండ్రి బాలునాయక్ తో పాటు ఫౌండేషన్ సభ్యులు పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, నర్సింహనాయుడు, రుద్రారెడ్డి, అశోక్, ఎం.సంతోష్, గోపాల్ రెడ్డి, నందుకుమార్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కోయిల్ కొండా మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోయిల్ కొండ జిల్లా పరిషత్ హై స్కూల్ లో 1986-1987 సంవత్సరానికి చెందిన 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాల ను గుర్తు చేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులకు విద్యాభ్యాసం చెప్పిన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపకార్థం మెమొంటోలను అందజేశారు. పూర్వ విద్యార్థులు( ఖా జీపూర్ మాజీ సర్పంచ్) కల్పనా బచ్చిరెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు .

## పూర్వ విద్యార్థి స్వర్ణ మల్లిక కు సన్మానం



**గద్వాల మేజర్ న్యూస్:** బ్రహ్మ కంప్యూటర్స్లో కంప్యూటర్ శిక్షణ పొందినటువంటి పూర్వ విద్యార్థి స్వర్ణ మల్లిక జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సందర్భంలో వారికి ఆత్మీయ సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా స్వర్ణ మల్లిక విద్యార్థులను ఉద్దేశించి ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం నిర్దేశించుకొని బాగా కష్టపడితే ప్రతి ఒక్కరు కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆమె తెలిపారు. బ్రహ్మ కంప్యూటర్స్ డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఈ విధంగా ప్రతి విద్యార్థి కూడా సమయం వృధా చేయకుండా విద్య పైన దృష్టి పెట్టి ప్రతి విద్యార్థి కూడా గొప్ప స్థాయికి ఎదగాలని మాట్లాడారు. అధ్యాపకులు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ సురభి



**గోపాలపేట మేజర్న్యూస్:** వరికొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తూకం చేసి మిల్లులకు పంపేందుకు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి రైతులకు భరోసా కల్పించారు మంగళవారం మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు కొనుగోలు కేంద్రానికి రెండు లారీలు కేటాయిస్తున్నామని ఇక్కడ ఉన్న వడ్లు త్వరితగతిని కొనుగోలు చేసి మిల్లులకు పంపే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు వడ్లను పరిశీలించిన కలెక్టర్ దాన్యంలో గడ్డి ఎక్కువగా ఉండటానికి గమనించారు తాలు గడ్డి ఉండటం వల్ల మిల్లుల వద్ద తరుగు అని ఇబ్బంది పెడతారని వడ్లను బాగా తూర్పు పట్టి ఇస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని రైతులకు సూచించారు అనంతరం తాడపత్రి గ్రామంలోని ఒకటో నెంబర్ రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు వచ్చిన బియ్యం ఇప్పటివరకు పంపిణీ చేసిన బియ్యం ప్రస్తుతం ఉన్న నిల్వలను ఆన్లైన్లో రిపోర్టు ద్వారా పరిశీలించారు లబ్ధిదారులకు వచ్చిన బియ్యాన్ని ఎప్పటికప్పుడు పంపిణీ చేయాలని రికార్డులు సరిగా నిర్వహించాలని ఆదేశించారు కలెక్టర్ వెంట సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్ ఆర్డీవో సుబ్రహ్మణ్యం తాసిల్దార్ పాండు తదితరులున్నారు.

## బసవేశ్వరుడు గొప్ప సంఘసంస్కర్త - పియు ఉపకులపతి ఆచార్య జిఎన్ శ్రీనివాస్



**మహబూబ్నగర్ పియూ మేజర్న్యూస్:** మంగళవారం పాలమూరు యూనివర్సిటీలో ఫార్మసి కాలేజీ ఆడిటోరియంలో బీసీసెల్ ఆధ్వర్యంలో బసవేశ్వరుడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా కృపకులపతి ఆచార్య జీఎం శ్రీనివాస్ హాజరై, బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ,12వ శతాబ్దానికి చెందిన విప్లవకారుడు, కవి, సంఘసంస్కర్త బసవేశ్వరుడని, లింగాయత్ మతవ్యవస్థాపకుడని, ఆ కాలంలో సాంఘిక దురాచారాలను ఎన్నో రూపుమాపారని, కుల రహిత సమాజంలో అందరికీ సమాన అవకాశాలు ఉండాలని బసవేశ్వరుడు నిరంతరం పరితపించారని అన్నారు.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు మాట్లాడుతూ ,బసవేశ్వరుడి బోధనల సారాంశము పని యే ప్రత్యక్ష దైవం అని అన్నారు. వక్త శివకుమార్ బాదమీ మాట్లాడుతూ ,నేటి భారత రాజ్యాంగానికి పునాది ఆనాడు 12వ శతాబ్దంలో బసవేశ్వరుడు అవలంబించిన విధానాలేనని, స్త్రీల హక్కుల కోసము వితంతుల పునర్వివాహాల కోసం కృషి చేశారని, దోచుకున్న వాడే కాదు దాచుకున్న వాడు కూడా దొంగే అని అన్నారు.జెపీఎన్సిఈ కరెస్పాండంట్ కె ఎస్ రవి కుమార్ మాట్లాడుతూ లింగాయత్ అంటే లింగం ధరించు వారని, లింగం ధరించడం అన్నది ఒక దీక్ష అని, దీక్షలో ఉన్నప్పుడు మద్యం మాంసాల జోలికి వెళ్ళకూడదని, అబద్దాలు అడరాదని, బసవేశ్వరుడిపై పరిశోధనలు చేస్తే ఒక లక్ష రూపాయలు విరాళం ఇస్తానని సభాముఖంగా తెలియజేశారు.కార్యక్రమంలో బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ కే ప్రవీణ ,ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ నాగం కుమార్ స్వామి ,యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ కర్ణాకర్ రెడ్డి ,వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు అధ్యాపకేతరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్యూటీ పల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఘనంగా మేడే



**పాలమూరు మేజర్ న్యూస్ :** దివీటిపల్లి డబుల్ బెడ్రూం కాలనీలో సోమవారం రాత్రి మేడే ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేడే వారోత్సవాల్లో భాగంగా సిఐటియు జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం కారల్ మార్క్స్ 207వ జయంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు, సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవజాతి చరిత్ర అంతా వర్గ పోరాటాల చరిత్రఅని కారల్ మర్క్స్ చెప్పారన్నారు. ప్రజలే చరిత్ర నిర్మాతలు చెప్పిన మహానుభావుడని కొనియాడారు. ఎంత విబేధించి నప్పటికీ తనకైన ముందువాడైనా హెగేల్ కి గౌరవ స్థానం ఇచ్చిన వ్యక్తి మార్క్స్ అన్నారు. పేద ప్రజలు కార్మికులు కర్షకుల అభ్యున్నతి కొరకు ఆయన రచించిన దాసు క్యాపిటల్ ఎంతగానో ఉపయోగపడిందని ప్రపంచ మేధావులు వర్ణించారని చెప్పారు. ఆయన పెట్టుబడి గ్రంథం ఆధారంగా ఫ్రాన్స్ లో మొట్టమొదటిసారిగా 70 రోజుల కమ్యూనిజం అధికారంలో కి వచ్చిందని గుర్తు చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, సిఐటియు నాయకులు ఖమర్ అలీ, పట్టణ కన్వీనర్ రాజకుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధ గాలన్న, కార్మికులు వెంకట్రములు, మహేందర్, ప్రవీణ్, బాలచందర్, వీర నరసింహ, శమంత, మంగమ్మ, లక్ష్మి, ఆనంద్, హాజీ భాయ్, సాయిలు, వెంకటమ్మ, పాల్గొన్నారు.


## బిజెపి పార్టీలోకి స్వయం శక్తి గల మహిళలు ఎక్కువగా లీడర్షిప్ పెంపొందించాలి

### - ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు అంజన్ కుమార్



**గద్వాల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయం డీకే బంగ్లాలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో సంఘటన సంరచన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు అంజన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టి.అంజన్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన బిజెపి పార్టీ అన్ని మండల కమిటీలు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండల కమిటీలలో మహిళలు, ఎస్సీ ,ఎస్టీ లు ఎక్కువగా ఉండాలని అన్నారు. బిజెపి పార్టీలోకి స్వయం శక్తి గల మహిళలు ఎక్కువగా లీడర్షిప్ పెంపొందించాలని ఎందుకనగా చట్టసభలో 33వ శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వంలో 50 శాతం అవకాశం ఉంటుందని అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలో 592 అన్ని పోలింగ్ బూతులలో అన్ని కమిటీలు పూర్తిచేయాలని అన్నారు. ఈ నెల 15వ తేదీ లోపు మండలంలోని బూతు కమిటీలు పూర్తి చేసి ,శక్తి కేంద్ర కమిటీలు పూర్తి చేసి ,శక్తి కేంద్ర కన్వీనర్లను నియామించాలని అన్నారు. సంస్థాగత ఎన్నికల్లో మండల అధ్యక్షులు పాత్ర కీలకమని అత్యధిక సభ్యత్వం కలిగి ఉన్న పార్టీ బిజెపి పార్టీని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రభారీ విద్యా సాగర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, అక్కల రమ సాయిబాబా,జయలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే,అసెంబ్లీ కి పోటీ చేసిన అభ్యర్థులు బలిగేరా శివా రెడ్డి, రాజగోపాల్,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాసు,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పార్టీ బీమా చెక్ పంపిణీ చేసిన మాజీ మంత్రి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాడిపర్తి గ్రామానికి చెందిన ఈ మధ్యకాలంలో టిఆర్ఎస్ కార్యకర్త ఏ రవీందర్ మృతి చెందడంతో ఆ కుటుంబానికి పార్టీ బీమా చెక్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అందజేశారు మంగళవారం గ్రామానికి వచ్చి ఇంటి దగ్గరికి వెళ్లి రవీందర్ భార్యకు బీమా చెక్కు అందజేసి మనోధైర్యాన్ని నింపారు ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ నాయకులకు కార్యకర్తలకు ఆపద వస్తే అండగా ఉంటానని మాజి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రెడ్డి అన్నారు కార్యకర్తల సంక్షేమం కోసం కేసీఆర్ జీవిత బీమా కల్పించారని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిట శ్రీధర్ నాయకులు తిరుపతయ్య యాదవ్ వెంకటేష్ మన్యం నాయక్ శేఖర్ కృష్ణయ్య శంకరయ్య మోహన్ రాములు వెంకటేష్ రమేష్ చిట్యాల రాము నాగరాజు శివ లక్ష్మణ్ తాతలు ఉన్నారు

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** నారాయణపేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన కోయిలకొండ వివేకానంద చౌరస్తాలో భీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి భీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, భీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, ఖాజీ పు ర్ మాజీ సర్పంచ్ కల్పన బచ్చిరెడ్డి, భీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,హరి సింగ్ ,మల్లయ్య యాదవ్, రజిత రవీందర్ రెడ్డి, జమా ల్ పూర్ శివా గౌడ్, నారాయణ గౌడ్, లక్కీ లక్ష్మణ్ గౌడ్, వాసు రాథోడ్, నాజీం, శ్యాంసుందర్ జి, సాయి రెడ్డి, రమేష్ ,ఆంజనేయులు , నాగేష్ , పులి నరసింహులు ,కురుమయ్య, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళ డిగ్రీకళాశాల అమ్మాయికిబెస్ట్ క్యాడెట్ అవార్డు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్** :ఎన్ సి సి విభాగంలో సి డబ్లు ఎస్ పరిధిలో నిర్వహించిన బెస్ట్ క్యాడెట్ కాంపిటీషన్లో , మహబూబ్ నగర్ కు చెందిన ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థిని సీనియర్ అండర్ ఆఫీసర్ కర్నికోట సౌమ్య తన ప్రతిభతో రెండవ బెస్ట్ క్యాడెట్ గా ఎన్నికయింది. మంగళవారం హైదరాబాద్ గ్రూప్ కమాండర్ కల్నల్ ప్రశాంత్ కుమార్, 8 వ తెలంగాణ బెటాలియన్ కమాండర్ కల్నల్ ఎస్ కె సింగ్ సౌమ్యకి బెస్ట్ క్యాడెట్ అవార్డును ప్రధానం చేసి , విజేతకి క్యాష్ ప్రైజ్ ని అందజేశారు .ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ సౌమ్యనిప్రత్యేకంగా అభినందించారు .తను ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా అన్నారు. అదేవిధంగావైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పద్మఅనురాధ , అమీనా ముంతాజ్ ,ఎన్ సి సి సి టీ ఓ సిహెచ్ రవళి మరియు కళాశాల అధ్యాపక బృందం తమ కళాశాల అమ్మాయి సౌమ్యకి బెస్ట్ క్యాడెట్ అవార్డు రావడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు .

## పూర్వ విద్యార్థి స్వర్ణ మల్లికకు సన్మానం



**గద్వాల మేజర్న్యూస్:** బ్రహ్మ కంప్యూటర్స్లో కంప్యూటర్ శిక్షణ పొందిన టువంటి పూర్వ విద్యార్థి స్వర్ణ మల్లిక జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సందర్భంలో వారికి ఆత్మీయ సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా స్వర్ణ మల్లిక విద్యార్థులను ఉద్దేశించి ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం నిర్దేశించుకొని బాగా కష్టపడితే ప్రతి ఒక్కరు కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆమె తెలిపారు. బ్రహ్మ కంప్యూటర్స్ డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఈ విధంగా ప్రతి విద్యార్థి కూడా సమయం వృధా చేయకుండా విద్య పైన దృష్టి పెట్టి ప్రతి విద్యార్థి కూడా గొప్ప స్థాయికి ఎదగాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఉచిత శిక్షణ తరగతులు

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నేటి నుంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6వ,తరగతి నుండి 9వ,తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టైలరింగ్, డ్రాయింగ్, చెస్, క్యారమ్స్ ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు ఉచితముగా నేర్పిస్తామని,ఈ శిక్షణ తరగతులకు వచ్చిన వారికి స్నాక్స్ ఇస్తామని,ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న 100మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తామని మండల విద్యాధికారి నాగ్యా నాయక్ తెలిపారు.

# బాలనగర్ సీతాఫలంకు భౌగోళిక గుర్తింపుకై అధ్యయన బృందం పర్యటన



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లాలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బాలనగర్ సీతాఫలం పండ్ల రకానికి భౌగోళిక గుర్తింపుకై అధ్యయనం కోసం మంగళవారం మండల పరిధిలోని వివిధ గ్రామాలను క్షేత్రస్థాయిలో నిపుణులతో కూడిన అధ్యయన బృందం పర్యటన చేసింది,తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ పిడిగం సైదయ్య,రిజల్యూట్ ఫర్ఐపిహెడ్ సుభాజిత్ సాహా,మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ మనోహర్ రెడ్డి,పోమాల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ అధ్యక్షులు పప్పు నరేందర్ రెడ్డిలతో కూడిన బృందం పర్యటన చేపట్టింది.మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలంలోని పోమాల్,కొల్లూరు ,కేశరావుపల్లి గ్రామాలలో పంట పొలాల గట్లపై ఉన్న బాలానగర్ సీతాఫల రకాలను అనంతరం వికారాబాద్ జిల్లా,చౌడపూర్ మండలంలోని కొత్తపల్లి,కల్మన్ కాల్వ గ్రామాలను ఆనుకొని ఉన్న అటవీ ప్రాంతాల్లో సహజంగా పెరిగే బాలనగర్ సీతాఫలం రకాలను ఈ బృందం ప్రత్యేకంగా పరిశీలించి లక్షణాలను తెలుసుకున్నారు.అలాగే పోమాల్ గ్రామంలోని ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో జరుగుతున్న సీతాఫల్ ప్రాసెసింగ్ ప్లాంటుపై అధ్యయనం చేశారు.చెన్నైలోని జియోగ్రాఫికల్ ఇండికేషన్ రిజిస్ట్రీలో అప్లికేషన్ చేసేందుకు అవసరమైన ప్రాథమిక సమాచారాన్ని ఇప్పటికే సేకరించామని అత్యంత త్వరలో అప్లై చేస్తామని ప్రధాన పరిశోధకులు డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు.ప్రజలు,సమాజం,ప్రాంతాన్ని కలుపుతూ బౌగోళిక గుర్తింపు ఇచ్చేందుకు ఈ బాలనగర్ సీతాఫలం రకం ప్రధాన ఉదాహరణగా చెప్పుకోవచ్చని సుభాజిత్ సాహా అన్నారు.దక్షిణ భారతదేశంలో మొట్ట మొదటి జిఐ ట్యాగ్ పొందిన మొట్టమొదటి సీతఫలంగా బాలనగర్ కాబోతుందని, నాబార్డ్ ఏజీఎం మనోహర్ రెడ్డి అన్నారు.ఈ జిఐ ట్యాగ్ గుర్తింపుతో గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అదనపు ఆదాయంతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని,గ్రామాలు ఆర్థికంగా ఎదుగుతాయని ఆయన తెలిపారు.జిఐ ట్యాగ్ గుర్తింపుతో ప్రాసెసింగ్ అవకాశాలు మెరుగుపడతాయని పప్పు నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పోమాల్ ప్రొడ్యూసర్ కంపెనీ అధ్యక్షులు పప్పు నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గజేంద్రగౌడ్, డైరెక్టర్ చంద్రకాంత్ రెడ్డి, రాంరెడ్డి, రాములు, ఆంజనేయులు, రాములు, శైలేందర్ కుమార్, రమేష్, వెంకటేష్ గౌడ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పీయూలో రెగ్యులర్ అధ్యాపకుల నూతన కార్యవర్గం ఏర్పాటు



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** పాలమూరు పాలమూరు యూనివర్సిటీలో రెగ్యులర్ అధ్యాపకులు పాలమూరు యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అనే నూతన సంఘాన్ని మంగళవారం ఏర్పాటు చేస్తూ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రొఫెసర్ ఎం జైపాల్ రెడ్డి ,జనరల్ సెక్రెటరీగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ కిషోర్ ,ముఖ్య సలహాదారుగా ప్రొఫెసర్ పిండి పవన్ కుమార్ ,ఉపాధ్యక్షులుగా డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,డాక్టర్ నూర్జహాన్ ,డాక్టర్ చంద్ర కిరణ్, కోశాధికారీగా డా అనురాధ రెడ్డి ,జాయింట్ సెక్రెటరీస్ డాక్టర్ రాజకుమార్ ,డాక్టర్ శాంతి ప్రియ ,డాక్టర్ మార్క్ పోలోనియస్ ,కల్చరల్ సెక్రటరీ డాక్టర్ కే ప్రవీణ,పాలకమండలి సభ్యులుగా డా కుమారస్వామి,డాక్టర్ కృష్ణయ్య ,డాక్టర్ అంకం భాస్కర్ ,డాక్టర్ విజయలక్ష్మి ,డాక్టర్ ఎన్ సంధ్యారాణి ,డాక్టర్ మాలవి ,డాక్టర్ సిహెచ్ వెంకట్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు కార్యవర్గంతో కూడిన పత్రాన్ని రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబుకు అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ,యూనివర్సిటీ ప్రయోజనాల కోసం,అధ్యాపకుల సమస్యలపై, అధ్యాపకులకు దక్కాల్సిన ప్రయోజనాలపై సంఘం పనిచేస్తుందని అన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో టియుసిఐ, సిఐటియు, ఏఐటీయూసీ సంఘాలు సంయుక్తంగా మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు జె ఎన్ దేవదానం ,సిఐటియు జిల్లా కార్యదర్శి బి వేణుగోపాల్, ఏఐటీయూసీ ప్రతినిధి దేవానందం, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి సాంబశివుడు లు మాట్లాడుతూ ఈనెల 20న నిర్వహించే దేశవ్యాప్త సమ్మె కు కార్మిక లోకం కదలిరావాలని పిలుపునిచ్చారు.దేశంలో 46 కోట్ల అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై జాతీయ సంఘాలు ఒకతాటిపైకి వచ్చాయన్నారు. కేంద్రము తీసుకొచ్చిన నాలుగు చట్టాలను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు అందరికీ జీవనోపాధి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో బీడీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో వర్కర్స్, అంగనవాడి కార్మికులు, ఆశా వర్కర్లు ,కేజీబీవీ వర్కర్లు, రైస్ అండ్ ఆయిల్ మిల్ వర్కర్స్ లు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు ఇందులో భాగంగానే బీడీ యాజమాన్యాలకు సమ్మె నోటీసు మరియు గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యల పైన సమ్మె నోటీస్ మండల సూపరిండెంట్ కు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. అమరుల ఆశయాలకై పోరాటం చేద్దాం. మండల కేంద్రంలో సిపిఐ ఎమ్ ఎల్ మాస్ లైన్, టి యు సి ఐ టి వై ఎల్ సంఘాల ఆధ్వర్యంలో కామ్రేడ్ రాందాస్ చిన్నయ్యల వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నేతలు సిహెచ్ రామచందర్ దేవదానం సాంబశివుడు లు మాట్లాడుతూ అమరుల ఆశయాలకై ప్రతి ఒక్కరూ పనిచేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రన్న కొండన్న అడివన్న, రాజు నరసింహ రాజన్న ప్రేమ రత్నం మసలమాని తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కోకో పోటీల శిక్షణ తరగతులను ప్రారంభించిన కోన రాజశేఖర్. గ్రామ నాయకులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అండర్ 14 కోకో శిక్షణ తరగతులను కోయిల్ సాగర్ జెడ్పి హెచ్ ఎస్ హైస్కూల్ ఆవరణలో ప్రారంభించిన జికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్. మరియు గ్రామ నాయకులు కోకో పోటీలు ప్రారంభించరు. తదనంతరం కోనరాజశేఖర్ మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లా రూరల్ గ్రామపంచాయతీలకు 10 క్యాంపులు వచ్చుయి అందులో కోయిల్ సాగర్ గ్రామం జడ్పీ హెచ్ ఎస్ హైస్కూల్ కోకో పోటీల ఉచిత శిక్షణ తరగతులకు ఎంపీగా కావడం మరియు మీకు ఎంతో ఓపికతో ఆట పోటీలు నేర్పించడానికి పి.ఈ.టి కనకప్ప. ఉండడం మన పరిసర గ్రామ యువతి యువకుల అదృష్టం. కోయిల్ సాగర్, చినరాజమూర్, అడవి అజిలాపూర్ గ్రామాలకు చెందిన 15 సంవత్సరాల లోపల ఉన్న విద్యార్థిని విద్యార్థులు యువకులు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆట పోటీల ఉచిత శిక్షణ తరగతుల అవకాశాన్ని వినియోగించుకోవాలని చదువుతోపాటు ఆటలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని శారీరక ద్రాడుత్వానికి ఎదుగుదలకు ఉపయోగపడతాయని మీరందరూ కూడా మీ తోటి మిత్రులకు సమాచారం అందించి వారందరికీ కూడా ఈ అవకాశాన్ని ఉపయోగపడేటట్లు సద్వినియోగం చేసుకునేటట్లు సహకరించాలని జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో, మరియు ఒలంపిక్ స్థాయిలో ఆడడానికి మీకు అవకాశాలు రావాలని మీరు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా నన్నారు. కోయిల్ సాగర్ గ్రామానికి జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ కు మంచి పేరు తీసుకురావాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో కోయిల్ సాగర్ మాజీ సర్పంచ్ వెంకటేష్.మాధవులు. చందు గౌడ్ . కథలయ్య .కుమ్మరి శ్రీను తాడికొండ ఆంజనేయులు గారు. పంచాయతీ సెక్రెటరీ శివ ఖాజా పాషా.పి. ఈ. టి కనకప్ప .యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలన మండల తహశీల్దార్ జాకీర్ఆలీ, ఏవో నర్మద



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** రైతులు పండించిన వరి ధాన్యం దళారులకు అమ్మరాదని తెలకపల్లి తహసిల్దార్ జాకీర్ఆలీ అన్నారు.మంగళవారం మండలంలోని, కారువంగ, బండపల్లి ,చిన్న ముద్దనూరు క్లస్టర్ లోని వరి కొనుగోలు కేంద్రాలను మండల తహశీల్దార్ జాకీర్ఆలీ మండల వ్యవసాయ అధికారి పి. నర్మదా పరిశీలించారు. వరి కొనుగోలు పంట కోత అనంతరం తగిన తేమశాతం వచ్చిన తర్వాత(8-12) వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా టోకెన్ తీసుకుని, ధాన్యాన్ని ఇతర వ్యర్థాలు లేకుండా శుభ్రపరచి వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని అమ్మ వలసిందిగా తెలియజేస్తూ అదే విధంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా కొనుగోలు జరగాలని సూచించడం జరిగింది.

# నర్కూడ జడ్.పి.హెచ్.ఎస్ 1999- 2000 టెన్త్ బ్యాచ్



- పూర్వ విద్యార్థుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం
- ఆనందోత్సవాల మధ్య సమ్మేళనోత్సవం
- ఉపాధ్యాయులకు సన్మానం మెమోంటోల బహుకరణ

శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 06) : పదో తరగతి వరకు కలిసి చదువుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు 25 వసంతాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం బ్యూటీ గ్రీన్ లోని మై థ్రిల్ ఫామ్ హౌస్ లో మంగళవారం విజయవంతంగా జరిగింది. పూర్వ విద్యార్థులు కలుసుకుని గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ప్రస్తుత పరిస్థితులను గురించి పరస్పరం అడిగి తెలుసుకున్నారు. 25 సంవత్సరాల క్రితం విద్య నేర్పించిన నాటి హెచ్ఎం పద్మ, ఉపాధ్యాయులు పుష్పలీల, ఉమామహేశ్వరి, బల్లెపు కుమార్, బి. దేవేందర్, పి. చంద్రశేఖర్, బి .ఈశ్వరయ్య లను ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎమ్ పద్మ మాట్లాడుతూ నాడున్న కఠిన పరిస్థితుల్లో చక్కగా చదువుకొని ఉన్నత స్థితి ఎదిగిన నాటి విద్యార్థులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య ఉన్న అనుబంధాన్ని వర్ణించడం సాధ్యం కాదని అన్నారు. భవిష్యత్తులో తమ పిల్లలు ఉన్నత విద్యావంతులుగా ప్రయోజకులుగా మారేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు పుష్పలీల, ఉమామహేశ్వరి మాట్లాడుతూ జీవితంలో కుటుంబం కంటే విలువైంది స్నేహమన్నారు. స్నేహాన్ని వదులుకోకుండా ఒకరికి ఒకరు సహకరించుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఉపాధ్యాయులు చూపిన మార్గం గొప్పది ఉపాధ్యాయులను సన్మానించిన నాటి పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఎంత ఎదిగిన ఉపాధ్యాయులను మించిన మార్గదర్శకులు ఎవరూ లేరన్నారు. అందుకే నాటి బాల్య జీవితాన్ని గత అనుభవాలను గుర్తు చేసుకోవడం కోసం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినామని తెలిపారు. ఉపాధ్యాయులు చూపిన మార్గం కంటే గొప్పది మరేది లేదని అన్నారు. ఒకరికొకరం సహకరించుకొని భవిష్యత్తులో ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు సునిగంటి సి ద్దులు, కాసుల వెంకటేష్ గౌడ్ ఎం. వెంకటేష్, కూరగాయల కృష్ణ, ఎన్. జె. శ్రీనివాస్, ఎన్.ఎస్ రాజు, ఎన్. రమేష్, కంమృద్దిన్, ఎం . సంజీవ, ఎం. మహేష్, ఆర్. శ్రీశైలం, కె . వెంకటేష్ యాదవ్, హలీమా తదితరులు పాల్గొన్నారు.

# దన్వి మల్టి స్పెషాలిటీ క్లీనిక్ ప్రారంభం...





మణికొండ మేజర్ న్యూస్ (మే 06): మణికొండ మున్సిపల్‌లోని అల్కాపూర్ టౌన్షిప్ రోడ్ నెంబర్ 25లో శ్రీనివాస్‌రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన ధన్వి మల్టి స్పెషాలిటీ క్లీనిక్‌ని ముఖ్యఅతిథిగా ఎంపి. కొండా విశ్వేశర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బిజెపి పార్టీ ఎమ్మెల్యే కంటెస్టెంట్ తొకల శ్రీనివాస్‌రెడ్డి, యాంకర్ శివారెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ బాల్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప, డి. రాజేశ్, పాకనాటి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ వందన నగేష్, మున్సిపల్ కో అప్షన్ సభ్యులు మాజీ జై.లక్ష్మి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఇందిరా, నీలెస్ దొబె కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపల్లి ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేయోద్దు

- 20 ఎకరాల ప్రభుత్వ స్థలం గ్రామానికి కేటాయించాలి
- రైతులకు, పేదలకు కనీసం 60 గజాల స్థలం, ఇంటికో ఉద్యోగం కల్పించాలి
- రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన గ్రామస్తులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 06):మామిడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేయొద్దని, భూములు కోల్పోయిన రైతులకు, గ్రామంలో నివసిస్తున్న పేద ప్రజలకు న్యాయం చేకూర్చాలని మామిడిపల్లి మాజీ కౌన్సిలర్ ఈరంకి వేణు కుమార్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు పేరమోని నరేష్ యాదవ్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామం 99/1 సర్వే నెంబర్ లో హౌసింగ్ బోర్డ్ అధికారులు చేపట్టిన ప్రహరీ నిర్మాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద మామిడిపల్లి గ్రామస్తులు నిరసన దీక్ష చేపట్టారు. గ్రామస్తులు చేపట్టిన నిరసనకు వారు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మామిడిపల్లి గ్రామంలో అతి పెద్ద ప్రభుత్వ స్థలం సర్వేనెంబర్ 99/1 అని, అందులో మొత్తం 2,183 ఎకరాలు ఉండేదని, గతంలో మామిడిపల్లి రైతులు శంషాబాద్ ఎయిర్పోర్ట్ నిర్మాణం కోసం వందల ఎకరాల భూములు ఇచ్చారని, వాటికి సంబంధించి ప్రభుత్వం చాలామంది రైతులకు నష్టపరిహారం కూడా ఇవ్వలేదన్నారు. రైతుల నుంచి సేకరించిన కొంత భూమిని టీజీఐఐసీకి కేటాయించారని, అందులో కంపెనీలు ఏర్పాటు చేసి గ్రామస్తులకు ఉపాధి కల్పిస్తామని చెప్పి, కంపెనీలే ఏర్పాటు చేయకుండా వదిలేశారన్నారు. సర్వేనెంబర్ 99/1 ప్రభుత్వ భూమిలో మల్లన్న స్వామి, కొండ మైసమ్మ, రామాలయం, కాటమయ్య స్వామి, ఎల్లమ్మ దేవాలయాలు ఉన్నాయని, వాటితో పాటు అంబేద్కర్ విగ్రహం, ధోబిఘాట్, క్రీడా మైదానం, స్మశాన వాటిక ఉందన్నారు. భూమిలో దేవాలయాలు, గ్రామానికి సంబంధించి క్రీడ మైదానాలు, స్మశాన వాటికలు ఏర్పాటు చేసుకుంటే, ఆ భూమిని కూడా కొన్ని కార్పొరేట్ సంస్థలు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నాయని ఆవేదన తెలిపారు. ఆ భూమిలోకి వెళ్లకుండా హౌసింగ్ బోర్డ్ అధికారులు ప్రహరీ నిర్మించేందుకు చదును చేసి ప్రహరీ నిర్మించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రహరీ నిర్మిస్తే భక్తులు ఆలయాలకు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. భూములను త్యాగం చేసిన రైతులతో పాటు గ్రామంలోని నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. అంబేద్కర్ విగ్రహం నుంచి రంగనాయకుల స్వామి ఆలయం వెలుపల వరకు ప్రహరీ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని, మామిడిపల్లి గ్రామ అవసరాలకు కనీసం 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని, రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రభుత్వం ఈ విషయంపై స్పందించి మామిడిపల్లి గ్రామానికి న్యాయం చేయాలని కోరారు.ప్రస్తుతం ఉన్న భూమిలో రైతులతో పాటు, గ్రామంలో ఉన్న పేదలకు 60 గజాల ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించాలని, అలాగే ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామస్తులు చేపట్టిన దీక్షకు మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ కూడా మద్దతు తెలిపారు. ఈ దీక్షలో గ్రామస్తులు నందీశ్వర్, గుర్జని గణేష్ గౌడ్, అర్జున్, పురుషోత్తం, రాజు, లక్ష్మీపతి, నరసింహ, జగన్, శ్రీకాంత్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



### అర్హులైన ప్రతి ఒక్కరికి రాజీవ్ యువ వికాస్ పథకం అందుతుంది

★ మండలంలో 2109 ధరఖాస్తులు ఎంపీడీవో సరిత



కందుకూరు, మేర్‌న్యూస్ (మే 06): రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతి యువకుల కోసం ప్రతిష్టాత్మకంగా చేట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతుందని ఎంపీడీవో సరిత తెలిపారు. మంగళవారం ఎంపీడీవో సమావేశం మందిరంలో సరిత అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... బ్యాంకుల వారిగా వచ్చిన టార్గెట్లు ప్రకారం ప్రతి ధరఖాస్తు దారుని సిబిల్ స్కోర్ చూసుకుని అర్హత గలవారి జాబితా వారం రోజుల్లో మండల పరిషత్ కార్యాలయానికి అందించాలని సూచించారు. మండలంలో బీసీ కార్పోరేషన్ ద్వారా 1064, ఏబీసీ 40,ఎంబీసీ కోర్పోరేషన్ 7,ఎస్సీ కార్పోరేషన్ 671,ఎస్టీ కార్పోరేషన్ 220, మైనార్టీ కార్పోరేషన్105, క్రిష్టియన్ మైనార్టీ 2 మొత్తం 2109 ధరఖాస్తులు వచ్చి ఎంపీడీవో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో గీత, ఏపీయం కవిత, బ్యాంక్ మేనేజర్లు, ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ కార్పోరేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులను గుర్తించండి

## ఎంపిడివో రవిచంద్రకుమార్ రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 06): రాజీవ్‌యువవికాసం పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్దిదారులను గుర్తించాలని కేశంపేట ఎంపిడివో రవిచంద్రకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం కేశంపేట మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్‌యువవికాసం లబ్దిదారుల మండల స్థాయి ఎంపిక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో రాజీవ్ యువవికాసం పథకం కోసం మొత్తం 1673 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిశీలించడం జరిగిందన్నారు. రాజీవ్‌యువ వికాసం పథకానికి కావలసిన నియమ నిబంధనల గురించి కమిటీలో చర్చించారు. ఈ సమావేశంలో కేశంపేట ఎస్బిఐ బ్యాంకు మేనేజర్, వేములనర్వ కెనరాబ్యాంకు మేనేజర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కొత్తపేట మేనేజర్, కెనరాబ్యాంకు కేశంపేట, నిర్దవెల్లి మేనేజర్‌లతో పాటుగా ఎస్సీ, బీసి, మైనారిటీ కార్పోరేషన్‌కు సంబందించిన అధికారులు, ఎంపివో కృష్ణయ్య, సెక్షన్ అధికారి జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసి సేన మహిళా విభాగం కమిటీ ఎంపిక



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 06): ఫరూఖ్‌నగర్ మండలంలోని మహల్ ఎలికట్ట గ్రామంలో మంగళవారం బీసి సేన మహిళా విబాగం మండల అధ్యక్షురాలు జలజ ఆద్వర్యంలో గ్రామ బీసినేన మహిళా కమిటీని ఎన్నుకున్నారు. మహల్ ఎలికట్ట గ్రామ మహిళా కమిటీ అద్యక్షురాళ్లుగా పిట్టల మంజుల, పెరుమాళ్ల సువర్ణ, రేణుక, మండల మహిళా కార్యదర్శిగా గుళ్ళె సరస్వతిని ఎంపిక చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బీసి మహిళలు గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఐక్యతగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని కోరారు.

# ఉపాధి కూలీల గోస



- పనుల వద్ద కానరాని నీరు ... గూడు
- ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు
- పది రోజుల క్రితం పనుల వద్ద గుండె పోటుతో రైతు మృతి

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (మే 05):** మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామి (యస్ఆర్ఎస్ఈజీఎస్) పనుల వద్ద కులీలకు గూడు వీరు కల్పించాలని ప్రభుత్వం ఆదేశాలున్న మండలంలో ఎక్కడ కనబడటం లేదు. దీంతో మండుటెండల్లో కూలీలు గుక్కెడు వీటి కోసం లబోదిబో మంటున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు పిర్యాదులు చేసిన లాభం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. గత పదిహేను రోజుల క్రితం వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల దుర్గాపూర్ వద్ద రైతు అమృతయ్య (55) ఉపాధి పనులు చేస్తుండగా గుండె పోటుతో అక్కడి అక్కడే మృతి చెందిన విషయం అందరికి తెలసిందే. కాని అధికారుల్లో మార్పు రావడం లేదు. కూలీలు పనులు చేసే ప్రాంతాల వద్ద సమయానికి నీరు అందక, గూడు లేక కులీలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గుక్కెడు వీటి కోసం అల్లాడుతున్నారు. గూడు లేక చెట్ల కింత కంప పోదల్లో కాలం గడుపుతున్నారు. రోజు రోజుకు ఎండలు ముదరడంతో కులీలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కులీలు ఇండ్ల నుండి వీరు తీసుకెళ్లి కాలం గడుపుతున్నారు. ఉపాధి పనుల వద్ద గ్రామ పంచాయతి అధికారులు పని ప్రదేశాలల్లో నీటి వసతులు కల్పించాలని ఆదేశాలున్న ఎక్కడ కల్పించడం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. సుమారు 2013 సంవత్సరంలో అప్పట్లో ప్రభుత్వం కులీలకు గూడు కోసం టెంటులు కూడ మంజురు చేసింది. మళ్లీ ప్రభుత్వం కులీల గూడు కోసం ఏలాంటి వసతులు కల్పించక పోవడంతో కులీలు చెట్ల కింద కుర్చోని కాలం గడుపుతున్నామని అంటున్నారు. మండల ఉపాధి హమి అధికారులు మాత్రం పిర్యాదులు చేసిన ఏలాంటి లాభం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. దానితో పాటు కులీ రేట్లు కూడ పడటం లేదని అంటున్నారు. రోజుకు రూ.300లకు పైగా కులీలు రావలసి ఉండగా రూ.270 రుపాయలు దాటడం లేదని కులీలు చెబుతున్నారు. అంతే గాకుండా చేసిన పనులకు కూడ కులీ డబ్బులు సక్రమంగా రావడం లేదని, ఓ సమయంలో మూడు నెలలకు ఓ సారి వస్తున్నాయని పలు గ్రామాల కులీలు అంటున్నారు. అంతేగాకుండా పని ప్రదేశాలల్లో కులీలకు ఏలాంటి వసతులు కల్పిస్తున్నారు... వారు ఎప్పుడు వస్తున్నారు ... ఎప్పుడు పోతున్నారో చుసేవారు లేరన్న ఆరోపనలు వినబడుతున్నాయి. గ్రామాలల్లో పని చేస్తున్న కొంత మంది ఫీల్డ్ అసిస్టెంటులు, టెక్నికల్ అసిస్టెంటులు కూడ సక్రమంగా విదులకు రావడం లేదని తెలస్తుంది. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి పని ప్రదేశాలల్లో తాగునీటితో పాటు గూడు కల్పించేల చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ఉపాది కులీలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**మండలంలో మొత్తం కూలీలు: 18092**
**జాబ్ కార్డులు : 9658**
**ప్రస్తుతం పని చేస్తున్న కులీలు: 8,000**
**గ్రామ పంచాయతీలు : 38**





## గూడు - నీరు కల్పించాలి..



ఉపాధి పనుల వద్ద ప్రభుత్వం తాగునీరుతో పాటు గూడు కల్పించాలి. గతంలో టెంటులు కులీల కోసం వేసేది. తాగునీటి వసతులు కూడ కల్పించేది. ప్రస్తుతం నీరు లేక నానా ఇబ్బందులు పడుతున్నాం. దిన దిన ఎండలు ముదరడంతో పనులు చేయాలన్నా పని ప్రదేశాల వద్ద వసతులు కల్పించాలి. ఈ విషయాన్ని మండల అధికారులకు పలు మార్లు ఏర్పాటు చేశాం. ఇప్పటి కైన ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి పనులు పనిచేస్తున్న పని ప్రదేశాలల్లో గూడు నీటి వసతులు వెంటనే కల్పించాలి.

**బెస్త వెంటకయ్య ఉపాధి కూలీ పెద్దేముల్**

## కూలి డబ్బులు సకాలంలో చెల్లించాలి



ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు ప్రభుత్వం వెంటనే కులీ డబ్బులు చెల్లించాలి. మూడు నెలలకు ఓ సారి డబ్బులు వస్తే కులీలకు పూట గడవటం కష్టంగా ఉంది. మార్కెట్లో ఎవరు నిత్యవసర వస్తువులు డబ్బులు ఇవ్వనిది ఇవ్వడం లేదు. దానికి తోడు వ్యవసాయ పనులు కూడ లేవు. ఈ విషయాన్ని చెప్పుకోలేక కులీలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో 15 రోజులకు ఓ సారి కులీ డబ్బులు వచ్చేది. ప్రభుత్వం నెలల్లో రెండు సార్లు కులీ డబ్బులు వచ్చెల కృషి చేయాలి.

**పెంటప్ప రైతు పెద్దేముల్**

## జిపిల ద్వారా ప్రొవైడ్ చేయాలి...



ఉపాధి పనులు చేసే ప్రదేశాలల్లో ఆయా గ్రామాల పంచాయతి అధికారులు తాగునీటి వసతులు కల్పించాలి. వారే ప్రొవైడ్ చేయాలి. వారి కాఖాల్లో చేసిన కూలీ డబ్బులు వేస్తాం. ప్రభుత్వం డబ్బులు జమచేస్తుంది. మండలంలోని కొన్ని గ్రామాలల్లో తాగునీటితో పాటు గూడు వసతులు కల్పిస్తున్నాం. కానుగు, మేతుకు పోరుకలతో గుడిసెలు వేసి కులీలకు గూడు కల్పిస్తున్నాం. గతంలో ప్రభుత్వం టెంటులు పంపిణి చేసిన విషయం వాస్తవం, అప్పటి నుండి మళ్లీ టెంటులు పంపిణి చేయలేదు. ఈ విషయాన్ని కూడ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతాం. **నర్సిములు ఉపాధి పీ.ఓ పెద్దేముల్ మండలం**

# కీసర, మూడు చింతలపల్లి, ధమ్మాయిగూడలకు బీజేపీ కొత్త అధ్యక్షుల నియామకం

**పార్టీ బలోపేతానికి బాధ్యతలు:మేడ్చల్ రూరల్ బీజేపీ అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్**

**షామిర్ పేట,మేజర్ న్యూస్ (మే,6):** మేడ్చల్ మల్కాజిగిరి రూరల్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ కీలక నియామకాలు చేసింది. స్థానిక శాఖల బలోపేతం లక్ష్యంగా కీసర, మూడు చింతలపల్లి మండలాలతో పాటు ధమ్మాయిగూడ మున్సిపాలిటీకీ కొత్త పార్టీ అధ్యక్షులను నియమించింది. ఈ మేరకు బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్ మంగళవారం ఓ ప్రకటన లో పేర్కొన్నారు. కీసర మండల బీజేపీ అధ్యక్షుడిగా కోలా బాలరాజు యాదవ్, మూడు చింతలపల్లి మండల అధ్యక్షుడిగా తపట్ల నరేందర్ గౌడ్, ధమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా తోట నరేశ్ పటేల్‌ను పార్టీ నియమించింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ %-% "గ్రామస్థాయిలో పార్టీ పటిష్టతను పెంచేందుకు నిబద్ధతతో పనిచేసే నాయకులను ఎంపిక చేశాం. కార్యకర్తల సమన్వయం, ప్రజల సమస్యలపై స్పందన వంటి అంశాల్లో నూతన అధ్యక్షులు చొరవ చూపాలని ఆశిస్తున్నాం," అని తెలిపారు.



కీసర మండల బీజేపీ అధ్యక్షుడుగా కోలా బాల్ రాజు యాదవ్




దమ్మాయి గూడ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడుగా.. తోట నరేష్ పటేల్



మూడు చింతల పల్లి బీజేపీ అధ్యక్షుడుగా.. తపట్ల నరేందర్ గౌడ్

## చేతకాక పోతే తప్పుకో రేవంత్ రెడ్డి

### - నామాజీ డిమాండ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అధికారంలోకి వచ్చేందుకు అడ్డదిడ్డంగా హామీలు ఇచ్చి కుర్చీపై కూర్చుని చేతులు ఎత్తేస్తామంటే కుదరదని చేతకాకపోతే ప్రజలకు భేషరతుగా క్షమాపణలు చెప్పి సి ఎం పదవికి రాజీనామా చేయాలని డి ఎం రేవంత్ రెడ్డికి బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అప్పు అడగడానికి వెళితే బిక్షగాళ్ళల చూస్తున్నారని అనడం సి ఎం పదవికే సిగ్గు చేటని అన్నారు.ఎన్నికల ముందు రాష్ట్రం దివాలా తీసిన విషయం తెలియదా అని ప్రశ్నించారు.అధికారం కోసం ప్రజలనువభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక సిగ్గుమాలిన మాటలు మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీ ల గారదితో 6 అబద్ధాలు 66 మోసాలతో అధికారంలోకి వచ్చిందన్నారు.రైతు రుణమాఫి లేదు,ఏడాది అయినా రైతు బరోసా లేదని,మహాలక్ష్మి పేరుతో మహిళలను మోసం చేశారని అన్నారు.అలాగే గృహజ్యోతి తో మహిళలను మోసం చేశారని,వృద్ధులకు చేయూత అందించలేదని,యువత వికాసం మరిచారని సొంతిల్లు కలగానే మిగిలి పోయిందని విమర్శించారు.అన్ని వర్గాల ప్రజలు రోడ్డున పద్దారని అన్నారు. చేతులు ఎత్తేసేటో డివి ఏడాది సంబరాలు ఎలా జరుపుకున్నారని ప్రశ్నించారు. చేతకాకపోతే ప్రజలకు క్షమాపణలు చెప్పి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్.వచ్చే వాళ్ళు ఎలాగైనా అభివృద్ధి చేస్తారని అన్నారు. ఏడాదిన్నర కాలానికే చేతులు ఎత్తేసిన ఏకైక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రకు ఎక్కుతారని అన్నారు.

## వేసవి శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా విద్యా శాఖఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన వేసవి శిబిరాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిబిరానికి వచ్చిన విద్యార్థుల తో మాట్లాడారు. శిబిరంలో ఉపాధ్యాయులు ఏమేమి నేర్పిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. శిబిరానికి వచ్చే విద్యార్థులకు యోగా తో పాటు ఆంగ్లం, గణితము, భౌతిక శాస్త్రంపై మంచి పట్టు వచ్చేలా తర్ఫీదు ఇవ్వాలని అక్కడి ఉపాధ్యా యులకు కలెక్టర్ సూచించా రు. ముఖ్యంగా తొమ్మిదో తరగతి ఉత్తీర్ణత సాధించి పదో తరగతి కి వెళ్లే విద్యార్థులకు ఆయా సబ్జెక్టులలో సామర్థ్యాన్ని పెంచేలా ఇప్పటి నుంచే శిక్షణ ఇవ్వాలన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచాలన్నారు. శిబిరంలో రోజూ వారీగా ఏ ఏ అంశాలలో శిక్షణ ఇచ్చారనే విషయాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అలాగే ఈ 15 రోజుల పాటు క్రమం తప్పకుండా తగిన ప్రణాళికలు రూపొందించు కోవాలని ఆమె సూచించారు.

## ప్రజలతో చెలగటమడుతున్న ప్రభుత్వం

**కోస్గి మేజర్ న్యూస్:** ఆరు గ్యారంటీలతో హామీతో అందలమెక్కిన తెలంగాణ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచిదని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు టి. వెంకట్ నర్సింలు అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆరు గ్యారంటీలతో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తోందని అన్నారు.ప్రతి గృహిణికి ఇస్తామన్న 2500 రూపాయలు నేటి వరకు అమలు కాలేదని విమర్శించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు హయాంలో దరఖాస్తు చేసుకొన్న వారికి కొత్త రేషన్ కార్డు ఇచ్చారని,కొత్త ప్రభుత్వం వచ్చిన18 నెలలు అవుతున్న నేటివరకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిన దాఖలాలు లేవని అన్నారు. కొత్త రేషన్ కార్డులు,కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ కు లక్ష రూపాయలు నగదు ఒక తులం బంగారం ఇస్తామని అందని ద్రాక్షగానే మిగిలిందని అన్నారు. కేవలం లక్ష రూపాయలు ఇచ్చి బంగారం ఎగొట్టిన ప్రభుత్వం ఆపద్ధపు హామీలుతో ఆరు గ్యారెంటీల పేరు చెప్పి నిరుపేదలపై ఎగనామం పెట్టిందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తప్పకుండా ఓట్ల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని అన్నారు.

## భూ సమస్యల సత్వర పరిష్కారానికై రెవెన్యూ సదస్సులు

### - కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ మూసా పేట్ మండలంలో రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం జానం పేట గ్రామం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో,వేముల గ్రామం రైతు వేదిక లో నిర్వహించిన సదస్సులలో కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్ తదితర వాటిని సందర్శించి, రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. సదస్సులతో రైతుల నుండి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా భూభారతి విధివిధానాల గురించి, చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల లో ఉచితంగా నిర్ణీత దరఖాస్తు పారం లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. .రైతులు దరఖాస్తు నింపి అధికారులకు సమర్పించాలని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీదట నిర్ణీత గడువులోపు భూ భారతి చట్టం ప్రకారం సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన మూసా పేట్ మండలంలో అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో తహాశీల్దార్ రాజు ఇతర అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కి కృషి చేయాలి : కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ పథకం కింద జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహపారిశ్రామిక రంగాల పనితీరును మెరుగు పరిచేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రంలో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను సృష్టించ డం జరిగిందని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఒక ప్రకట నలో తెలిపారు. అధికారులు పరిశ్రమల అభివృద్ధి కి కృషి చేయాలని అన్నారు.ఇందులో భాగంగా జాతీయ సూక్ష్మ , చిన్న, మధ్యతరహా పరిశ్రమల సంస్థ జిల్లాకు మేనేజర్ ఈ డి సి అసిస్టెంట్ మేనేజర్ ఈ డి సి పోస్టులను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తు లను స్వీకరించడం జరుగు తుందన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు మే, 10వ తేదీని చివరి తేదీగా నిర్ణయిం చినట్లు తెలిపారు. అభ్యర్థు లు ఇతర వివరాలకు www.nimsme.gov.in వెబ్ సైట్ ను సంప్రదించాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ ను 9966171253 సంప్రదించాలని సూచించారు.

## తాలు గడ్డి లేకుండా నిబంధనల ప్రకారం ఉన్న వడ్లను తూకం చేసి వెంటనే కొనుగోలు చేయాలి: జి వెంకటేశ్వర్లు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలంలోని కడుకుంట్ల, చిమనగుంటపల్లి వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ జి వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. వరిలో తాలు లేకుండా చూడాలని, అదేవిధంగా పాత గన్ని బ్యాగులు కాకుండా కొత్త గన్నీ బ్యాగులు వాడుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన వరిని మిల్లులకు త్వరగా తరించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ల తో సమావేశం నిర్వహించారు. ప్రతి సెంటర్ కు లారీలు పెట్టాలని, ధాన్యం తరలింపులో లారీల సమస్య లేకుండా చూసుకోవాలని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. లేకుంటె కాంట్రాక్ట్ లైసెన్స్ ని రద్దు చేస్తాం అని హెచ్చరించారు.

## సరైన పత్రాలు లేకుంటే ఆర్టీసీ హయ్యర్ సర్వీస్ బస్సులను కూడా సీజ్ చేస్తాం

### - జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం జిల్లా కేంద్రంలో ని కొల్లాపూర్ ఎక్స్ రోడ్ నందు జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ ఆధ్వర్యంలో నాకాబంది మరియు వెహికల్ చెకింగ్ చేశారు. ఆర్టీసీ హయ్యర్ సర్వీస్ బస్సులకు కూడా ఇన్సూరెన్సును పక్క కలిగి ఉండాలని జిల్లా అడిషనల్ ఎస్పి సిహెచ్ రామేశ్వర్ సూచించారు. జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ ఆధ్వర్యంలో దాదాపుగా 40 మంది పోలీస్ సిబ్బంది తోటి కొల్లాపూర్ ఎక్స్ రోడ్ నందు నాగర్ కర్నూల్ నుండి వచ్చే అన్ని రకాల వాహనాలను మరియు కొల్లాపూర్ నుండి అలాగే అచ్చంపేట నుంచి వచ్చే వాహనాలను ఏకకాలంలో వెహికల్ చెకింగ్ నిర్వహించి ఆర్ సి లైసెన్స్ మరియు అన్ని ఇతర వాహనాల యొక్క పేపర్లను చెకింగ్ చేయడం జరిగింది , ముఖ్యంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేయడం జరిగింది అలాగే ఇంతకుముందు ఫైన్ లు ఉన్న వాహనాల యొక్క ఫైన్లను కట్టియడం జరిగింది , వీటితోపాటు డ్రంక్ అండ్ డ్రైవ్ కూడా చెకింగ్ చేయడం జరిగింది... అలాగే ఆర్టీసీ హయ్యర్ సర్వీస్ బస్సులకు పక్కాగా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని లేకపోతే రేపటినుండి ఆర్టీసీ హయ్యర్ సర్వీస్ ఆర్టీసీ బస్సులను కూడా సీజ్ చేస్తామని నాగర్కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పి సిహెచ్ రామేశ్వర్ రావు తెలిపారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :

జడ్చర్ల రూరల్, హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్

గద్వాల జిల్లా :

గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్

నారాయణపేట జిల్లా : ఊట్కూర్

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా :

బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757